
విశాలాక్షినగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాలులు అర్పిస్తున్న కృపాజ్యోతి


డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కృష్ణా కళాశాల అధ్యాపకులు


లాసన్స్ బేలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ ఎంవీవీ, తదితరులు


అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఆర్టీసీ ఎన్ఎంయూఏ ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు

అంబేడ్కర్ ఆశయ సాధనే సీఎం జగన్ లక్ష్యం

- మేయర్ గొలగాని హరివెంటకుమారి
- రాజ్యాంగ నిర్మాతకు వాడవాడలా ఘన నివాళి

ఆరిలోవ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఆదివారం తూర్పు నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఆరిలోవ ప్రాంతం అంబేడ్కర్‌నగర్‌లో అంబేడ్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి మేయర్ గొలగాని హరివెంకటకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం దేశంలో పరిపాలనకు మార్గదర్శికంగా నిలిచిందన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గొలగాని శ్రీనివాస్, ఎస్సీ విభాగం జోనల్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్, అంబేడ్కర్ యువజన సేవా సంఘం సభ్యులు నర్సింగ్, రమేష్, స్వరూప్, కిరణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

విశాలాక్షినగర్‌లో..

జీవీఎంసీ 9వ వార్డు ఎస్సీ, ఎస్టీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అడ్డాల కృపాజ్యోతి ఆధ్వర్యంలో స్థానిక పెద్దలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీను, అప్పారావు, గోపి, రవి, నాగరాజు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో..

దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఆరిలోవ కాలనీలో అంబేడ్కర్ చిత్ర పటానికి జిల్లా దివ్యాంగులు హక్కుల సమితి అధ్యక్షుడు సురేష్ మీనన్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా శివ సంస్కృతి ఆర్ట్స్ అండ్ కల్చర్ సొసైటీ సభ్యులు సహకారంతో దివ్యాంగులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.


ఏయూలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూలో...

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల, పరిపాలనా భవనం వద్దనున్న అంబేడ్కర్ విగ్రహాలకు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ఆచార్య వి.కృష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు, ప్రిన్సిపాల్లు ఆచార్య నరసింహారావు, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య వై.రాజేంద్రప్రసాద్, ఆచార్య జి.శశిభూషణరావు, ఆచార్య కె.విశ్వేశ్వర రావు, డీన్‌లు ఆచార్య ఎస్.విజయ్‌మోహన్, ఆచార్య కె.బసవయ్య, ఆచార్య టి.షారోన్‌రాజు, ఆచార్య జి.వీర్రాజు, ఆచార్య ఎ.కె.ఎం.పవార్, పరిశోధకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఆరిలోవ అంబేడ్కర్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మేయర్ హరి వెంటకుమారి

ఎంపీ కార్యాలయంలో..

ఎంవీపీ కాలనీ: అంబేడ్కర్ జయంతి సందర్భంగా లాసన్స్ బే కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సామాజికాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, పార్టీ నాయకులు జీవీ రామచంద్రరావు, చొక్కర శేఖరరావు, ఎస్.బాషా, వాసుపల్లి ఎల్లాజీ, సురేష్, పలువురు కార్పొరేటర్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఇగ్నో ఆధ్వర్యంలో..

ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో) విశాఖ ప్రాంతీయ కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి కేంద్రం డైరెక్టర్ డాక్టర్ గోనిపాటి ధర్మారావు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణా కళాశాలలో..

మద్దిలపాలెం : డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు, అధ్యాపకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో..

ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మద్దిలపాలెంలోని రామ్మోహనరావు భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి ఎం.వి.ఆర్.మూర్తి, రీజనల్ కార్యదర్శి బి.నీలకంఠం, జోనల్ జాయింట్ కార్యదర్శి సిహెచ్.ఇ.రావు, మద్దిలపాలెం, మధురవాడ డిపో అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

మహనీయుడు అంబేడ్కర్


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎంవీపీ కాలనీ: దేశం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో లాసన్స్ బే కాలనీలోని విశాఖ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా కల్యాణి మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం నిత్యం కృషి చేయాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ సనపల చంద్రమౌళి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రవిరెడ్డి, శ్రీకాకుళం అంబేడ్కర్ యూనివర్సిటీ ఈసీ మెంబర్ పేడాడ రమణకుమారి, ట్రేడ్ యూనియన్ నాయకుడు మంత్రి రాజశేఖర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు జాన్ వెస్లీ, పేర్ల విజయచందర్, కొండా రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు.

స్టడీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

విశాఖ విద్య: సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రుషికొండలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్ భవనంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ డైరెక్టర్ కె.రామారావు ఆదివారం ఆవిష్కరించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ స్టడీ సర్కిల్‌లో పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులు లక్ష్య సాధనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఈఈ నరసింహారావు, స్టడీ సర్కిల్ ఏవో కె.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.గోపాలరావు స్టడీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు.


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డీడీ రామారావు, ఈఈ నరసింహారావు

భౌతిక దాడులు తగవు

- వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ
- 28వ వార్డులో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

బీచ్ రోడ్డు: రాజకీయాల్లో నాయకులు తమ వాదన ద్వారా ప్రజల మనసులు గెలుచుకోవాలి తప్ప భౌతిక దాడులు చేయడం తగవని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రామ్‌నగర్‌లో పార్టీ 28వ వార్డు కార్యాలయాన్ని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ గొలగాని హరివెంకటకుమారితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన త్వరగా కోలుకుని ప్రజల మద్దతుతో మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. విజయవాడలో నాలుగున్నర గంటలపాటు సాగిన రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, దీనిని చూసి ఓర్వలేక ఇటువంటి దాడులు చేస్తున్నారన్నారు. గడిచిన ఐదేళ్లలో అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండ, వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి మద్దతుగా శిష్టకరణ బస్సు యాత్ర


బొత్స ఝాన్సీతో మాట్లాడుతున్న అనూష పట్నాయక్, శిష్టకరణ సంఘం సభ్యులు

బీచ్ రోడ్డు: విశాఖ జిల్లాలో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా మేమంతా సిద్ధం బస్సు యాత్రను నిర్వహించనున్నట్టు శిష్టకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూష పట్నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని కలిసి బస్సు యాత్ర వివరాలను ఆమె వివరించారు. శిష్టకరణాల అభ్యున్నతికి అన్ని విధాలా సహకరిస్తున్న వైఎస్సార్‌సీపీకి మద్దతు పలికేందుకు ఈ బస్సు యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు కె.చంద్రమౌళి, ఊటపల్లి రాధ, పోతు మహంతి నాగమణి, అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షుడు కె.వెంకటేశ్వర బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అయ్యప్పకు ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న సచివాలయాల శాఖ ఉపసంచాలకుడు సోమన్నారాయణ

ఆరిలోవ: అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఆదివారం చినగదిలి నార్త్ షిర్డీ సాయిబాబా ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడున్న అయ్యప్పస్వామి గుడిని ఆలయ నిర్వాహకులు పూలమాలలు, పచ్చని తోరణాలతో సుందరంగా అలంకరించారు. అర్చకుడు నగేష్ శర్మ ఉదయం ఆలయంలో స్వామికి విశేష పూజలు, సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, హిరణ్య అభిషేకం చేశారు. చినగదిలి, సంతపాలెం, సూర్యతేజానగర్, పెదగదిలి ప్రాంతాల నుంచి భక్తులు స్వామిని దర్శించుకున్నారు. రాష్ట్ర సచివాలయాల శాఖ ఉపసంచాలకుడు సోమన్నారాయణ కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకున్నారు.

జాలరిపేటలో ఎంవీవీ సహపంక్తి భోజనం

ఎంవీపీ కాలనీ: విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఆదివారం 19వ వార్డు జాలరిపేటను సందర్శించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై పలువురు గ్రామస్తులతో ముచ్చటించడంతో పాటు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని స్థానికులను ఆరా తీశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తనను తూర్పు ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం వాడమోదుల సతీష్, పైడి నివాసంలో గ్రామ పెద్దలు, పార్టీ శ్రేణులతో కలిసి ఎంవీవీ సహపంక్తి భోజనం చేశారు.

రెడ్‌క్రాస్ హోంలో ఉచిత వైద్య శిబిరం


రెడ్‌క్రాస్ హోం నిర్వాహకుడు మురళిని సత్కరిస్తున్న దృశ్యం

ఎంవీపీ కాలనీ: జీవీఎంసీ 17వ వార్డు పెదవాల్తేర్ దరి ఇండియన్ రెడ్ క్రాస్ పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జై భీమ్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సంస్థ ప్రతినిధి, సీఐ లూథర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం నిర్వాహకుడు మురళీ సేవలను కొనియాడుతూ ఆయన్ను సత్కరించారు. ఆశ్రయం పొందుతున్న 50 మందికి బీపీ, షుగర్‌తో పాటు ఇతరత్రా వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు.

ఆకట్టుకున్న చిన్నారి భరతనాట్యం


భరతనాట్యం ప్రదర్శిస్తున్న మోక్షసాయి

మద్దిలపాలెం : జీవీఎంసీ 15వ వార్డు పాత వెంకోజీ పాలెంలో శ్రీ సీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో బొడ్డేటి మోక్షసాయి భరతనాట్య నృత్యంతో అందరినీ ఆకట్టుకుంది. రోజు వారి ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా చిన్నారి భరతనాట్య ప్రదర్శన నిర్వహించా రు.

జనశిక్షణా సంస్థాన్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు

మద్దిలపాలెం : స్వయం ఉపాధిలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జన శిక్షణా సంస్థాన్ డైరెక్టర్ సిహెచ్.అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలో భాగంగా ఫ్యాబ్రిక్ పెయింటింగ్, మెహిందీలో 15 రోజు ల శిక్షణ ఉంటుందన్నారు. 30 రోజుల శిక్షణలో భాగంగా ఆర్య వర్క్, డీటీపీ, ఎంఎస్ ఆఫీస్, ఫొటోషాప్, అకౌంటింగ్, బ్యూటీషియన్‌కు దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. 2 నెలల కోర్సులో భాగంగా టైలరింగ్, ఆటో కాడ్ కోర్సులున్నాయన్నారు. దరఖాస్తులను 15వ తేదీలోగా పిఠాపురం కాలనీలోని జన శిక్షణా సంస్థాన్‌లో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8500054456 నంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

సీఎం జగన్‌పై దాడి టీడీపీ గూండాల పనే


ఇసుకతోట కూడలిలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ నాయకులు

- ఇసుకతోట కూడలిలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల నిరసన

మద్దిలపాలెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాయితో దాడికి పాల్పడిన ఘటననూ నిరసిస్తూ ఆదివారం ఇసుకతోట కూడలిలో వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గం నాయకులు ఆందోళన చేశారు. పార్టీ తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాయపడిన సీఎం జగన్ చిత్ర పటాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొల్లి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీకి లభిస్తున్న అపూర్వ ఆదరణను చూసి ఓర్వలేక టీడీపీ గూండాలు ఇలా దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తున్నారనేది స్పష్టం కావడంతో ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. దాడులకు పాల్పడిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు గొలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ సిద్ధం సభల్లో సీఎం జగన్‌కు లభిస్తున్న ఆదరణతో పాటు, బస్సు యాత్రకు తరలివస్తున్న అశేష ప్రజానీకాన్ని చూసి చంద్రబాబు ఓర్వలేకపోతున్నారన్నారు. పార్టీ ఎస్సీ సెల్ జోనల్ అధ్యక్షుడు అల్లంపల్లి రాజబాబు మాట్లాడుతూ చంద్రబాబు నీచమైన రాజకీయాలకు ఇదో మచ్చుతునకని, బాబు నైజం ఎంటో ఇప్పుడిప్పుడే ప్రజలకు అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, పార్టీ నాయకులు ముప్వల సురేష్, క్లస్టర్ అధ్యక్షులు మదుపాడ రవి, శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకులు గవర కార్పొరేషన్ డైరెక్టర్ పీలా జోషిలా, ఓమ్మి పోలరత్నం పాల్గొన్నారు.

చంద్రబాబు గుండాలే దాడి చేశారు

ఎంవీపీకాలనీ: చంద్రబాబు గుండాలే నిన్న విజయవాడలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై దాడులకు దిగారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. ఆదివారం లాసన్స్ బే కాలనీలోని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయం వేదికగా సీఎం జగన్‌పై జరిగిన దాడికి నిరసన తెలిపారు. కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌కు పెరుగుతున్న ఆదరణను ఓర్వలేక చంద్రబాబు త్రయం ఇలాంటి నీచ చర్యలకు దిగుతుందన్నారు.వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, రాష్ట్ర మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, విశాఖ జిల్లా అధ్యక్షురాలు అడ్డాల కృపాజ్యోతి, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ యువశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై దాడి పిరికిపంద చర్య

బీచ్ రోడ్డు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై జరిగిన దాడి పిరికిపందల చర్య అని డాక్టర్ వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కులిడి సురేష్‌బాబు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా గడిచిన ఐదేళ్లుగా తన పాలనతో ప్రజల మనస్సును దోచుకున్న సీఎం జగన్‌పై దాడి దారుణమన్నారు. దాడి చేసిన వారిపై, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం

బీచ్ రోడ్డు: ఐదేళ్ల పాటు ప్రజాపాలన అందించిన వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి మరోసారి అవకాశం ఇవ్వాలని పోలీసు హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్ కోరారు. ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలతో ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కోసం వివరించారు. బూత్ కన్వీనర్లు బొర రామారెడ్డి, సంబాలా లక్ష్మి, కిషోర్ రెడ్డి, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

16వ వార్డులో..

మద్దిలపాలెం : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలవాలంటే వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని పార్టీ తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు కోరారు. ఆదివారం 16వ వార్డులో పాత వెంకోజీపాలెంలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ, విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వార్డు బీఎల్‌వోలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


హెచ్‌బీ కాలనీ రజకవీధిలో ప్రచారం చేస్తున్న మొల్లి అప్పారావు


ప్రచారం చేస్తున్న పీతల గోవింద్

జగనన్న పాలనలో సమగ్రాభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ తూర్పు అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ
- 19వ వార్డులో మేము సిద్ధం సభ

ఎంవీపీ కాలనీ: సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఐదేళ్ల జగనన్న పాలన సాగిందని విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. 19వ వార్డులో ఆదివారం పార్టీ నాయకుడు జీవీ రామచంద్రరావు ఆధ్వర్యంలో మేము సిద్ధం – మా బూత్ సిద్ధం పేరిట నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జగనన్న పాలనతో ప్రతి ఇంటికీ మేలు జరిగిందన్నారు. దళారులకు తావులేకుండా సంక్షేమాన్ని నేరుగా లబ్ధిదారులకే అందించామన్నారు. అందుకే ప్రజల గుండెల్లో జగన్ నిలిచిపోయారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే అందుకు జగనన్న పాలన మరోసారి రావాలన్నారు. అభివృద్ధి గ్యారంటీ.. బాబు ష్యూరిటీ అంటూ చంద్రబాబు, ఆయన తోక పార్టీలు చేస్తున్న మోసపూరిత హామీలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరంలో రూ.కోట్లుతో రోడ్లు, డ్రైనేజీలు, ఫుట్‌పాత్‌లు, పార్కులను అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు జీవీ రామచంద్రరావు, పీవీ నారాయణ, రాజబాబు, 19వ వార్డు ఇన్‌ఛార్జ్ సూరాడ వెంకటలక్ష్మి, పలువురు డైరెక్టర్లు, వార్డ్ ఇన్‌ఛార్జ్‌లు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.


19వ వార్డు సిద్ధం సభలో మాట్లాడుతున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దే

మద్దిలపాలెం : పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి కళ్లల్లో ఆనందాన్ని నింపిన గొప్ప నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ విశాఖ తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ కొనియాడారు. జీవీఎంసీ 15వ వార్డులో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం సభ ఉమానగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సభలో ఎంవీవీ మాట్లాడుతూ రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల కేటాయించారన్నారు. సీఎం జగన్ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేసి రికార్డు సృష్టించారన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించామన్నారు. చంద్రబాబు 600 పేజీల మేనిఫెస్టోను ప్రకటించి అమలు చేయలేదన్నారు. వెలగపూడి రామకృష్ణ.. వంగవీటి రంగా హత్య కేసులో నిందితుడని ఆయన ఆరోపించారు. పార్టీ నాయకులు అప్పారి గిరిబాబు, పీలా వెంకట్ తదితరులు ఎంవీవీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పి.వెంకట నారాయణ, వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం జోనల్ అధ్యక్షుడు అల్లంపల్లి రాజుబాబు, నాయకులు జి.వి.రామచంద్రరావు, ఇన్‌ఛార్జీలు, డైరెక్టర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


15వ వార్డు ఉమానగర్ కాలనీలో ఎంపీ ఎంవీవీని సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


రైతే రాజు నాటికలో ఓ సన్నివేశం

ఆలోచింపజేసిన రైతే రాజు నాటిక

మద్దిలపాలెం : విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. హైదరాబాద్‌కు చెందిన కళాంజలి కళాకారులు ప్రదర్శించిన రైతేరాజు నాటికను నేటి సమాజంలో సరిహద్దులో జవాన్లు, పొలాల్లో రైతులు, వీళ్లు లేకపోతే ప్రజల జీవనం ఎంత దారుణంగా ఉంటుందనే చక్కని కథాంశంతో ప్రదర్శించారు. అనంతరం రెండో నాటికగా వెలగలేరుకు చెందిన వెలగలేరు థియేటర్స్ బృందం సభ్యులు నెట్ అనే నాటికను ప్రదర్శించారు. పూర్వం దారి కాచి దోచుకునే దొంగలుంటే.. ఇప్పుడు ఏకంగా అరచేతిలో ఉన్న సెల్ నుంచి సైబర్ నేరాలు జరుగుతున్న తీరును నెట్ అనే నాటికను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలకు వీఎండీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎంఎస్ఎన్‌రాజు, రాంబాబు సహాయం అందించారు. పైడా కృష్ణప్రసాద్, శ్రీవాణి, ఎస్‌కేఎల్ఎం బ్యాంకు చైర్మన్ కొమ్మరెడ్డి రాంబాబు, కె.జి.వేణు, న్యాయ నిర్ణేతలు, ఆచార్యుడు బాబీవర్ధన్ జ్యోతి ప్రజ్వలనతో ఈ ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

ఎంవీపీ కాలనీ: జీవీఎంసీ 15వ వార్డు వెంకోజీపాలెం, ఇతర ప్రాంతాలకు చెందిన 150 మందికి పైగా యువతీ, యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం గంపల వెంకట రామచంద్రరావు ఆధ్వర్యంలో లాసన్స్ బే కాలనీలోని పార్టీ కార్యాలయంలో వారికి ఎంపీ, పార్టీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా రంజక పాలన, అభివృద్ధికి ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలోకి చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ మాట్లాడుతూ 15వ వార్డులో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అఖండ విజయానికి పెద్ద ఎత్తున కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంపంగి మంగరాజు, సంపంగి శ్రీను, ఎస్.పాప, తదితరులు పాల్గొన్నారు.